క్లుప్తంగా

కంఠ వేణుకు మంత్రి ధర్మాన అభినందన



కంఠ వేణును అభినందిస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం రూరల్: దళిత రైట్ ఫోరమ్స్ జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కంఠ వేణు మంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ నుంచి ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా వేణును మంత్రి ధర్మాన అభినందించారు. భవిష్యత్‌లో దళిత సమాజానికి మరిన్ని సేవలు అందించాలని సూచించారు. దళిత రైట్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యజ్జల గురుమూర్తి ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

లావేరు: పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్టు బెజ్జిపురం, లావేరు పశువైద్య కేంద్రాల పశువైద్యులు డాక్టర్ జి.లావణ్య, డాక్టర్ బి.గాయత్రి చెప్పారు. లావేరు, అదపాక, వెంకటాపురం, లింగాలవలస గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సచివాలయాల వెటర్నరీ అసిస్టెంట్లు, సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు బుధవారం వేశారు. పాడిరైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలని వైద్యులు సూచించారు. వెటర్నరీ అసిస్టెంట్‌లు జి.లక్ష్మీకాంతం, జి.గోపాల్, ఎం.జగదీష్ పాల్గొన్నారు.

వప్పంగి విద్యార్థుల ప్రతిభ



బహుమతులతో విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: ముంబైలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయస్థాయి రంగోత్సవ సెలబ్రేషన్స్ పోటీల్లో కలరింగ్, చేతిరాత, కార్టూన్ విభాగాల్లో ఒప్పంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. ఏడో తరగతి విద్యార్థులు బిన్నాడ పూర్ణిమా, వరుణ్‌రాజ్, కలరింగ్‌లో తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే లొడ్డు భాగ్యశ్రీ, పి.కల్యాణిలు కన్సలేషన్ బహుమతులు, మరో 8 మంది యూత్ ఆర్టిస్టు బహుమతులు అందుకున్నారు. వీరందరికీ సర్టిఫికెట్లు, షీల్డ్‌లను ప్రధానోపాధ్యాయుడు దాలినాయుడు బుధవారం అందజేశారు

సంపద కేంద్రం సందర్శన

జి.సిగడాం: ఎందువ సచివాలయం పరిధిలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డీపీఆర్‌సీ డీజీ పేడాడ రాజు బుధవారం పరిశీలించారు. సంపద కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు తయారు చేసుకోవచ్చున్నారు. ఎంపీడీవో ఎస్.శ్రీనివాసరావు, సర్పంచు అల్లు జోగినాయుడు ఉన్నారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర



విహార యాత్రలో విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: అరసవల్లి రోడ్డులోని శర్వాణి పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రను చేపట్టారు. పాఠశాలకు చెందిన శర్వాణి యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో విశిష్టత కలిగిన కుర్మ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ విశిష్టతను, ఆచారాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

వాటర్ ఫౌంటెన్ నిర్మాణం



వాటర్‌ఫౌంటెన్ నిర్మాణం చేపడుతున్న దృశ్యం

శ్రీకాకుళం క్రైమ్: పట్టణంలోని డేఅండ్‌నైట్ కూడలి సిగ్నల్ పాయింట్ వద్ద బుధవారం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం నిధులతో వాటర్ ఫౌంటెన్ నిర్మాణం చేపట్టారు. సంబంధిత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎల్.సంతోష్ మాట్లాడుతూ.. వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటర్ ఫౌంటెన్ నిర్మాణాన్ని రూ. 10 లక్షలు వెచ్చించి చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్సై పి.వి.రమణ తదితరులు వాహనాలను క్రమబద్ధీకరించారు.

ర్యాలీని జయప్రదం చేయాలి

శ్రీకాకుళం అర్బన్: న్యూఢిల్లీలో ఏప్రిల్ ఐదో తేదీన జరగనున్న కిసాన్ మజ్దూర్ సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయాలని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కోరారు. శ్రీకాకుళంలోని సూర్యమహల్ కూడలి వద్ద బుధవారం స్ట్రీట్ కార్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ నాయకులు మాతల గోవర్ధనరావు, పోలాకి వెంకటరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- లావేరులో వైఎస్సార్ ఆసరా సంబరాలు



లావేరు: మండల మహిళా సమాఖ్యకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

లావేరు: మహిళలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి అండగా నిలవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. లావేరులోని హైస్కూల్ గ్రౌండ్‌లో వైఎస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలను బుధవారం నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి ఎంపీపీ అమ్మాజమ్మ, మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అలాగే మండలంలోని 1623 మహిళా సంఘాలకు మంజూరైన రూ.15.18 కోట్ల చెక్కును మండల మహిళా సమాఖ్య ప్రతినిధులకు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. సీఎం జగన్‌కు మహిళలంటే ఎంతో అభిమానమన్నారు. మాటమీద నిలబడే వ్యక్తి కాబట్టే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏటా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణమాఫీ డబ్బులు ఇస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు మంజూరు చేసి ఇంటి వద్దకే అందజేస్తున్నారన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలు మాత్రం సంక్షేమ పథకాలను ఇంటింటికీ ఇచ్చి జనాలను సోమరులను చేస్తున్నారని విమర్శిస్తుండడం తగదన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను చేరువ చేయడం ప్రతిపక్ష పార్టీలకు ఇష్టం లేదన్నారు. చంద్రబాబు పాలనలో టీడీపీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు,



లావేరులో: వైఎస్సార్ ఆసరా సంబరాలకు తరలివచ్చిన మహిళలు

వారి అనుచరులు ప్రభుత్వ ధనాన్ని తినేసి ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ తదితర పార్టీలన్నీ ఒక్కటై జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడం కోసం కోట్లాది రూపాయలు సిద్ధం చేసి ఉంచారని.. వారికి ప్రజలంతా ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. సీఎం జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు కొన్ని మీడియాల్లో ద్వారా తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దని హితవుపలికారు. కార్యక్రమంలో ఎంపీపీ లుట్ట అమ్మాజమ్మ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, ఎంపీడీవో కె.సురేష్‌కుమార్, ఈవోపీఆర్‌డీ వి.విశ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.కళావతి, వేకేపీ మండల ఏపీఎం ఎం.మాధవీలత, మండల ఏపీవో ఆర్.సత్యవతి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు కింతలి రమేష్‌బాబు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీనివాసరావు, అలుపున రమణమ్మ, పారీట మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, బూత్ కమిటీ మండల మాజీ కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, లావేరు సర్పంచ్ ఉర్లాపు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు సతీష్, రాధ, మండల మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆసరా ఆనందం

ఎచ్చెర్ల క్యాంపస్: అజ్జరాంలో స్వయం సహాయ సంఘాల మహిళలు ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగ్గు శ్రవంతి, ఎంపీటీసీ సభ్యుడు బోర గోవింద, స్థానిక నాయకులు బోర సాయిరాం రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు వరం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో రవి

జి.సిగడాం: విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు వరమని ఎంఈవో అరసాడ రవి అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూళ్ల వైపు మొగ్గుచూపవద్దని కోరారు. ఆనందపురం యూపీ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశాన్ని ప్రధానోపాధ్యాయుడు అన్నెపు ఆదినారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూళ్లవైపు మొగ్గుచూపుతున్నారని.. వాటితో ఎటువంటి ఫలితాలను సాధించలేరన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్.లక్ష్మణరావు, జగదీశ్వరి, మీనాకుమారి, సీహెచ్ రమణమూర్తి, ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం

పాఠశాల 40వ వార్షికోత్సవాన్ని కూడా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పిల్లలు సంప్రదాయ వస్త్రాల్లో ఆకట్టుకున్నారు.

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో మాట్లాడుతున్న శేషగిరి



జి.సిగడాం: చిరుధాన్యాలతో తయారు చేసి వంటలను ప్రదర్శిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఆరోగ్యానికి అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని పొన్నాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్.శేషగిరి అన్నారు. పొన్నాడ, ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోషణ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రాధాన్యతపై బుధవారం ర్యాలీలు నిర్వహించారు. ఎచ్చెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పి.సుమప్రియ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం

జి.సిగడాం: చిరుధాన్యాల్లో అధిక పోషకాలు ఉంటాయని, వీటిని గర్భిణులు, బాలింతలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రజనీదుర్గ అన్నారు. జి.సిగడాం సెక్టార్‌లో నిర్వహించిన పోషణ పఖ్వాడా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.పౌష్టికాహార వస్తువులను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మహాదాస్యం రాధిక, ఎస్.రమాదేవి, ఎన్.సత్యవతి, రుద్రవేణి, పుష్పవతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: గర్భిణులు, చిన్నారులు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారాన్నే తీసుకోవాలని ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ గూనపాలెం ప్రాజెక్టు సూపర్‌వైజర్ బి.యోగీశ్వరమ్మ అన్నారు. గూనపాలెంలోని కమలానివాస్ ప్రీస్కూల్‌లో పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గూనపాలెంలోని మెర్జిడు అంగన్‌వాడీ కేంద్రంలో కూడా పోషణ పఖ్వాడా కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు నోడల్ అధికారిణి మణి పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్: కమలానివాస్ కేంద్రంలో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నిర్మాణ ధరలు సవరించాలి

- మండల సమావేశంలో సభ్యుల తీర్మానం



సమావేశంలో ప్రజాప్రతినిధులు

గార: ప్రభుత్వ భవనాల నిర్మాణ ధరలు ఇప్పుడున్న ప్రకారం ఇవ్వాలని కోరుతూ సభ్యులు తీర్మానం చేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. 2018 సంవత్సరంలో ఉన్న ధరల మేరకు భవనాలు నిర్మించడం కష్టమని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. టీడీపీ హయాంలో ఇళ్లు మంజూరు చేసి నిధులు విడుదల చేయ్యలేదని.. ఆ లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. విద్యుత్ సమస్యలపై సంబంధిత ఇంజినీరుకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు సభ్యులు అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు అరవల శార్వాణి, అందవరపు రామలక్ష్మి, పీస శ్రీహరిరావు, కొయ్యాన నాగభూషణం, మార్పు పృథ్వీరాజ్, ఎంపీడీవో శిమ్మ రామ్మోహనరావు, ఏపీఎం భాగ్యలత, ఏపీవో సీహెచ్ సంధ్యారాణి పాల్గొన్నారు.

వసతి గృహాలు ప్రారంభం



కె.మత్స్యలేశంలో వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రణస్థలం: కొవ్వాడ మత్స్యలేశం, అల్లివలస గ్రామాల్లో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీజనల్ వసతి గృహాలను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావిధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి, భుజంగరావు, నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకట్‌రెడ్డి, మహంతి పెదరామినాయుడు, పైడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

రణస్థలం: ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వి.ధనుంజయరావు అన్నారు. సంచాంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. వీఆర్వో బలివాడ శంకర్, పంచాయతీ కార్యదర్శి హైదర్ అలీ బేగ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డి రాము, పతివాడ అప్పలనాయుడు, రెడ్డి ఆనంద్, మీసాల రాము, కెల్ల శ్రీనివాసరావు ఉన్నారు.

ధర్మవరంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

ఎచ్చెర్ల: ధర్మవరం గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను, కాలువల్లో పూడికలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్లు కన్నబాబు మాట్లాడుతూ.. పంచాయతీ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

'న్యాయవాదుల సంక్షేమానికి కృషి'



మాట్లాడుతున్న సూర్యారావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: న్యాయవాదుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని, సమస్యల పరిష్కారానికి ముందుంటానని జిల్లా బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు, ప్రస్తుతం బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి పోటీలో ఉన్న డాక్టర్ ఎన్ని సూర్యారావు తెలిపారు. నగరంలోని ఒక ప్రైవేటు హోటల్‌లో ఏపీ బీసీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, జర్నలిస్టు సంఘ నేత కొంక్యాన వేణుగోపాల్‌తో కలిసి బుధవారం మాట్లాడారు. న్యాయవాదులంతా తాను గతంలో చేసిన సేవలను గుర్తించి మరోసారి అధ్యక్షునిగా సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో పనిచేసిన అనుభవంతో న్యాయవాదుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. కోర్టులో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదుల వృత్తిలో ఉన్న సమస్యలు తనకు బాగా తెలుసన్నారు. అందరికీ న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.

నేషనల్ వాల్యూ ఎడ్యుకేషన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సీతామహాలక్ష్మికి సైకిల్ అందజేస్తున్న ఇస్కాన్ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇస్కాన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన నేషనల్ వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్–2023 పోటీల్లో శ్రీకాకుళం విద్యార్థులు సత్తాచాటారు. పీఎన్ కాలనీలోని న్యూ సెంట్రల్ స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు మెరిశారు. ఆరో తరగతి చదువుతున్న కె.సీతామహాలక్ష్మి జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు సీతామహాలక్ష్మికి సైకిల్‌ను బహుమతిగా అందజేశారు. అలాగే పాఠశాల నుంచి టాపర్లగా నిలిచిన పొన్నాడ సాయిచెరీష్ (6వ తరగతి), ఎం.నవ్యశ్రీ (5వ తరగతి), సాయి ఆదిత్య పట్నాయక్ (9వ తరగతి)లకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను పాఠశాలల్లో అందించడం ఎంతైనా అవసరమని విశ్రాంత డీఈఓ బలివాడ మల్లేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులతోపాటు పాఠశాల డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవి, కోఆర్డినేటర్లు డీవీఎన్ పట్నాయక్, ఎం.వెంకటరావు పాల్గొన్నారు.

నీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: పాతర్లపల్లి గ్రామ ప్రజలకు త్వరలోనే మంచినీరు అందుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పాతర్లపల్లిలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్‌పీసీఐఎల్, సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 57 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. 120 కిలోవాట్ కెపాసిటీ సామర్థ్యంతో నిర్మాణ పనులు చేపడుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధకృష్ణ, ఎన్‌పీసీఐఎల్ అధికారి పి.బంగారయ్యశెట్టి, డిప్యూటీ ఏసీఈ బి.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.పి.సూర్యనారాయణ, ఏఈ రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి బుజ్జి, మైలపల్లి కామరాజు, పైడి శ్రీనివాసరావు, గొర్లె తిరుపతినాయుడు, పిల్ల ఆనందపాత్రుడు, మహంతయ్య, లోలుగు క్రిష్ణ, జగ్గరోతు అప్పలనాయుడు పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుడికి సత్కారం



గురుమూర్తిని సత్కరిస్తున్న దృశ్యం

రణస్థలం: నాటక రంగానికి ప్రాణం పోస్తున్న కళాకారులను సన్మానించడం సంతోషదాయకమని ప్రేమసమాజం అధ్యక్షుడు పైడి కృష్ణప్రసాద్ అన్నారు. విశాఖ డాబాగార్డెన్స్‌లో జరిగిన రంగస్థల దినోత్సవం సందర్భంగా రణస్థలం మండల కేంద్రానికి చెందిన రంగస్థల కళాకారుడు బోణం గురుమూర్తిని దుశ్శాలువతో సత్కరించి షీల్డ్ అందజేశారు.

హెల్మెట్ల వితరణ



హెల్మెట్లు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం క్రైమ్: స్థానిక ఏడురోడ్ల కూడలి వద్ద ట్రాఫిక్ పోలీసులకు ఎస్సై పీవీ రమణ సమక్షంలో జేసీఐ ప్రతినిధులు హెల్మెట్లను బుధవారం అందజేశారు. అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. రానున్న వేసవి దృష్ట్యా పట్టణ ట్రాఫిక్ పీఎస్ సిబ్బందికి జేసీఐ తరఫున తెల్లని క్యాప్స్, బ్లాక్ గ్లౌజ్‌లు అందజేస్తామన్నారు. జేసీఐ ఉపాధ్యక్షులు నటుకుల మోహన్, ఆస్ట్రేలియా ప్రతినిధి పీటర్ పాల్గొన్నారు.

మంత్రి ధర్మాన పరామర్శ



పందిరి ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ జొన్నలపాడు కాలనీకి చెందిన పందిరి అర్జునరావు తల్లి ఆదిలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. అదేవిధంగా బలరాంపురం మాజీ సర్పంచ్ కోనాడ నరసింహులు తల్లి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను, రామకృష్ణాపురంలో గొండు రామారావు, అంపోలు కాలనీలోని ఒప్పంగి రమణ, మంగమ్మ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. అంపోలులో గొండు శ్రీరాములు, కొమనాపల్లి లక్ష్మీనారాయణ, ఆర్.తవుడు, ఉంగటి చిట్టిబాబు కుటుంబ సభ్యులను ధర్మాన పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ గొండు రఘురాం, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, చల్ల రవికుమార్, సర్పంచ్ గొలివి వెంకట రమణమూర్తి, శిమ్మ ధర్మరాజు, ఎంపీటీసీ సభ్యులు రుప్ప శ్రీనివాసరావు, కోట రామారావు, నాలి త్రినాథరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి సౌకర్యం కల్పించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

రణస్థలం: మండలంలోని ఎస్‌జీఆర్‌పురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్లు 27, 34, 35, 36, 37, 38, 39, 40 పరిధిలోని రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు రోడ్డు లేకుండా లేకుండా కొంతమంది అక్రమంగా ప్రహరీ నిర్మాణం జరుపుతున్నారని రైతులు తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. 2015లో గాజాల రావమ్మ, బొరుసు సూర్య చంద్రకళావతి, బొరుసు వసుధలు 20 ఎకరాలకు పైగా కొనుగోలు చేశారని.. ఆ సమయంలో గ్రామ పెద్దల సమక్షంలో సంబంధిత వ్యక్తులకు మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రసాద్ అనే వ్యక్తి రోడ్డు విడిచిపెడతామని చెప్పారని తహసీల్దార్‌కు వివరించారు. అయితే ప్రస్తుతం దారిలేకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

బాక్సింగ్ క్రీడాకారులకు అభినందన

శ్రీకాకుళం న్యూకాలనీ: బాక్సింగ్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు ఉందని సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు గొండు శంకర్ అన్నారు. భువనేశ్వర్‌లో ఏప్రిల్ మూడు నుంచి పదో తేదీ వరకు జరగనున్న ఆలిండియా యూనివర్సిటీ నేషనల్స్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన బి.తేజ, పి.అప్పలరాజు, మనోజ్‌సింగ్, ఎల్.లోకేష్, ఎల్.అభిరామ్, కోచ్ ఉమామహేశ్వరరావులను నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం అభినందించారు. కొంత ఆర్థికసాయాన్ని అందించారు. బాక్సింగ్ క్రీడాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. టీమ్ కోచ్ ఉమామహేశ్వరరావు, మేనేజర్ పి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం

- ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- బడివానిపేట సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



వృద్ధురాలికి సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బడివానిపేట గ్రామ సచివాలయ పరిధిలోని గిన్నివానిపేట, మోసవానిపేట, జాలారు కొయ్యాం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించటంతో పాటు రేషన్‌కార్డు వారీగా వర్తించిన పథకాల బ్రోచర్లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీలను నియమించి, వారి పార్టీకి చెందిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలను అందజేసేదన్నారు. ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి కులం, మతం, వర్గం, పార్టీతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమాన్ని చేరువ చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మించి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి, ఎంపీడీవో కుమార్ పట్నాయక్, తహసీల్దార్ వై.సత్యనారాయణ, వ్యవసాయ అధికారి వై.సురేష్, హౌసింగ్ ఏఈ ఉరిటి రాజేంద్రప్రసాద్, నాయకులు, ప్రజాప్రతినిధులు జరుగుళ్ల శంకరరావు, సనపల నారాయణరావు, బల్లాడ జనార్దనరెడ్డి, నక్క కృష్ణమూర్తి, మాడుగుల మురళీధర్‌బాబా, కొమర సామయ్య, దోనెల హరికృష్ణ, కూన అప్పలనాయుడు, అల్లు కన్నబాబు, నేటింటి నీలం, పంచిరెడ్డి రాంబాబు, దుంప చిన్నారెడ్డి, మూగి శ్రీరాములు, అల్లు కన్నబాబు, బోర సాయిరాంరెడ్డి, బోర గోవింద, సీరపు శ్రీరాంమూర్తి, కొత్తకోట సూర్యారావు పాల్గొన్నారు.